# తానా పత్రిక

Telugu Association of North America

Volume - 22 ❖ Issue - 8 ❖ May 2014



*"Creating Equity For The Future"*
*Since 1982*

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!

***My Heartiest Congratulations and Best Wishes to***

# TANA

***in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!***



***Chowdary 'Charlie' Yalamanchili***
***President***

CNC INVESTMENTS LTD LLP

**4420 FM 1960 West, Suite 224**
**Houston, TX 77068**
**(281) 444-1585 Phone**
**(281) 444-1538 Fax**
**www.cncinvestments.com**
**charliey@cncinvestments.com**

EQUAL HOUSING OPPORTUNITY





# సంపాదకీయం

వసంతాగమనంతో లోకం వెచ్చబడుతున్న సూచనలు ఇక్కడ ఉత్తర అమెరికాలో ఇప్పుడిప్పుడే కనిపిస్తుంటే, అక్కడ మాతృభూమిలో అందరూ ఎండలకి గగ్గోలు పెడుతున్నారు. దానికి తోడు దేశమంతటా ఎన్నికల వేడి.

ఇక ఇప్పణ్ణించీ సెప్టెంబరు మొదట్లో లేబర్ డే వీకెండ్ దాకా అందరూ బాగా ప్రయాణాలు చేసే సీజన్. వెకేషన్లని, వివిధ రకాల సమావేశాలని, లేదా పిల్లలని కాలేజీలలో చేర్పించడానికని– కారణం ఏదైనా, ప్రయాణాలు మట్టుకు తథ్యం. చాలా సందర్భాల్లో అవి రోడ్డు ప్రయాణాలే అయుంటాయి. ప్రయాణం చిన్నదైనా పెద్దదైనా మౌలికమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇటీవల ఒక ఇండియానా డాక్టరుగారు ఇద్దరు పిల్లలతో రోడ్డు ప్రమాదంలో మరణించిన దుర్ఘటన సాటి తెలుగువారి మనసుల్ని కలచివేసింది. ప్రమాదం జరగడానికి అరక్షణం పాటు అశ్రద్ధ చాలు. మన వాహనాన్ని మనం జాగరూకతతో నడుపుకోవటమేగాక, మనకు ముందు వెనుకల వాహనాలను కూడా ఎప్పటికప్పుడు గమనించుకుంటూ ఉండాలి. ముఖ్యంగా డ్రైవ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడకుండా ఉండటం మంచిది. మీ ప్రయాణాలన్నీ క్షేమంగా జరగాలని మనసారా కోరుకుంటున్నాము. ఇండియానా దుర్ఘటన పాలైన ఆ కుటుంబానికి చేయూతనిచ్చిన తానా టీమ్ స్క్వేర్ వాలంటీర్లకి పత్రికాముఖంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

'పూని యేదైన ఒక్క మేల్ కూర్చి జనులకు చూపవోయ్,' అన్న మహాకవి ఉద్బోధనని పుణికి పుచ్చుకున్న తెలుగు యువతీమణి స్వప్న కాకాని. అలబామాలో పుట్టి పెరిగిన స్వప్న, పుట్టుకతో సహజాతమైన అనారోగ్యాన్ని ఒక పక్కన సమర్ధవంతంగా సంబాళించుకుంటూనే, తన యూనివర్సిటీ చదువునే సమాజసేవాంకితంగా మలచుకున్నది. ఎక్కువగా పేద విద్యార్థులు ఉండే ప్రాథమిక పాఠశాలల్లో ఆ పిల్లలకు చిన్నతనం నుంచీ ఆరోగ్యకరమైన భోజన అలవాట్లను నేర్పడానికి వినూత్నమైన పథకాన్ని రూపొందించి అమలుచేసి చూపించింది. ఆమె చేస్తున్న అద్భుతమైన కృషికి మెప్పుగా మార్చిలో జరిగిన అంతర్జాతీయ మహిళాదినోత్సవంలో తానా స్వప్నని యూత్ స్టార్ అవార్డుతో సత్కరించింది. ఈ సంచికలో స్వప్న తన అనుభవ విశేషాలనూ, ఆలోచనలనూ ఇంటర్వ్యూ రూపంలో పంచుకుంటున్నది. ఆమె ఆలోచనలు మరెందరో యువతీ యువకులకు స్ఫూర్తిదాయకాలు అవుతాయని ఆశిస్తున్నాము.

మండువ రాధగారు రాసిన ఆకాశమల్లి కథ, అమెరికా కవయిత్రులు నిషిగంధ, మమత కొడిదెల రాసిన కవితలు ఈ సంచికలో ప్రచురించడానికి అనుమతించినందుకు వారికి మా కృతజ్ఞతలు.

మీ
నారాయణస్వామి
సంపాదకులు

*President*
**Mohan Nannapaneni**
(508) 612-6676; president@tana.org

*Executive Vice President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809; evp@tana.org

*Secretary*
**Satish Vemana**
(703) 731-8367; secretary@tana.org

*Treasurer*
**Madhu Tata**
(678) 755-6227; treasurer@tana.org

*Joint Secretary*
**Subbarao Kolla**
(703)728-1573

*Joint Treasurer*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709

*Chairperson, Board of Directors*
**Dr. Naren Kodali**
(703) 371-5029

*Chairperson, Foundation*
**Jay Talluri**
(631) 523-1999

*Immediate Past President*
**Prasad Thotakura**
(817) 300-4747

*Regional Representatives*
**Anil Lingamaneni** - Canada
(647) 709-9999

**Vijay Gudiseva** - Capital
(703) 400-5047

**Prasad Kolli** - Great Plains
402-201-2276

**Ravi Potluri** - Mid-Atlantic
(267) 252-2496

**Rajani Akurati** - Midwest
(630) 674-4633

**Rao Yalamanchili** - New England
(203) 815-7627

**Jogeswararao Peddiboyina** - North
(248) 946-1520

**Mahidhar Reddy** - Northwest
(425) 802-0219

**Sekhar Kolla** - Rocky Mountains
(480) 252-0210

**Goutham Kumar Gurram** - Southeast
(404) 916-9899

**Dr. Rajesh Adusumilli** - Southwest
(732) 406-6980

**Bhakta Balla** - West
(408) 431-7849

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

**(A 501(c)(3) Certified Nonprofit Organization, Established in 1977**

***Our Mission***

**"To identify and address social, cultural and educational NEEDS of North America Telugu Community in particular and Telugu people in general"**

**Web: www.tana.org email: info@tana.org**

## అధ్యక్షుని లేఖ

గత పది సంవత్సరాలుగా అమెరికాలో భారతీయుల సంఖ్య, అందునా మన తెలుగువారి సంఖ్య గణనీయంగా పెరిగింది. దానితోపాటు మనవాళ్లు ప్రమాదాల పాలవటం కూడా విపరీతంగా పెరుగుతున్నది. ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉండడానికి ఒక కారణం జనాభా సంఖ్య పెరగడం అయినప్పటికీ, మరోవైపు మనవారి స్వభావం కూడా ఒక ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఎన్నో ప్రమాదాలలో మనవారి నిర్లక్ష్యం, దూకుడుతనం, అవగాహనా రాహిత్యం లాంటి కారణాలు స్పష్టంగా కనిపించిన సంఘటనలున్నాయి. ఇక్కడ పుట్టి పెరిగిన మనవాళ్ళ కన్నా ఇండియా నుండి వచ్చి ప్రమాదాల పాలయిన వారి సంఖ్య చాలా ఎక్కువ. వారానికి కనీసం రెండు మూడు సంఘటనలు జరగటం బాధాకరం. ఒక్క ఏప్రిల్ నెలలోనే నాలుగు రోడ్డు ప్రమాదాలు, ఒక నీటి ప్రమాదం, ఒక ఆత్మహత్య, మూడు ఆకస్మిక మరణాలు సంభవించాయి.

అదృష్టవశాత్తు తానా ఎంతోమంది దాతల, సేవకుల ఆసరాతో ప్రమాదాల పాలయిన కుటుంబాలకు అండగా నిలుస్తున్నది. గత నాలుగు సంవత్సరాలుగా మా కార్యవర్గం, మా టీమ్ స్క్వేర్ కార్యకర్తలూ నిర్విరామంగా సేవలు అందిస్తున్నారు. ఎటువంటి

ప్రచారాన్ని, వేరే ప్రయోజనాన్ని ఆశించకుండా మా కార్యకర్తలు వారి విలువైన సమయాన్ని వెచ్చించి సమయానికి అవసరమయిన సేవలు అందించటం అభినందించదగ్గ విషయం. ప్రమాదాలు నివారించటానికి తగు భద్రతాసూచనలను అందిస్తూ వాటి పాలయిన వారిని, వారి కుటుంబాలని ఆదుకుంటున్నది తానా టీమ్ స్క్వేర్.

మూడు వేలమంది పైగా మన విద్యార్థులు యూనివర్సిటీ మోసాలకు బలయ్యి ఈ దేశం విడిచి వెళ్ళిపోవలసిన విపత్కర పరిస్థితుల్లో తానా వారికి అండగా నిలిచి వారి భవిష్యత్తు కాపాడటమే కాకుండా, వారి తల్లితండ్రుల జీవితకాల కష్టార్జితం బూడిదలో పోసిన పన్నీరు కాకుండా ఆదుకుంది. ఇప్పటికి నాలుగువందలకు పైగా వివిధ విపత్కర సంఘటనల్లో తానా దాదాపు $500,000 వెచ్చించటం జరిగింది. ఎంతోమందిని ఆదుకోవటానికి వేలాదిమంది తానా దాతలు అందించిన విరాళాలు ఉపయోగపడ్డాయి. గత రెండు సంవత్సరాలుగా తానా టీమ్ స్క్వేర్ ఏ సంఘటనకూ విడిగా విరాళాలు అర్థించకుండానే తానా నిధులతో సేవలు అందిస్తూ ఉంది.

ఇప్పుడు మన ఈ సేవాకార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగాలంటే మీ సహాయం తప్పనిసరి. దయచేసి మీకు వీలయినంత విరివిగా విరాళాలు అందించండి, మన సమాజానికి అత్యవసర ఆలంబననిచ్చే ఈ మహత్కార్యం మీమీద ఆధారపడి ఉంది.

తానా వెబ్ పేజి ద్వారా సులభంగా మీ విరాళం పంపవచ్చు.
*http://www.tana.org/donate*

ప్రతి సంఘటనలోనూ అక్కడి అవసరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అందుబాటులో ఉన్న అన్ని వనరులూ ఉపయోగించిన తరువాతనే తానా నిధులను వాడటం జరుగుతుంది. మీరు అందించే ప్రతి డాలరు వెనుక అంతర్లీనంగాఉన్న మీ లక్ష్యాన్ని మేము పూర్తిగా గౌరవిస్తాం. మీరు అందించిన విరాళాలకు పూర్తి పారదర్శకతను పాటిస్తాం.

సవినయంగా, తానా కార్యవర్గం మరియు తానా టీమ్స్క్వేర్ తరుపున

మీ

మోహన్..

Volume-22 Issue-8
May 2014

*

దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

*

ప్రధాన సంపాదకులు/*Chief Editor*
డా. చౌదరి జంపాల
**Dr. Chowdary Jampala**

నిర్వాహక సంపాదకులు/*Executive Editor*
నారాయణస్వామి శంకగిరి
**Narayanaswamy Sankagiri**

సహాయ సంపాదకులు/*Associate Editor*
నవీన్ వాసిరెడ్డి
**Naveen Vasireddy** (India)

*Editor's contact information:*
**Narayanaswamy Sankagiri**
1872 Squirrel Valley Drive
Bloomfield Hills MI 48304
Phone: (248) 495 7629
Email: editor@tana.org

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*Cover*
*Mandaaram a painting by Masanam Pandu Ranga Rao*

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ... | 3 |
| అధ్యక్షుని లేఖ | ... | 4 |
| Law of Conservation of Energy | ... | 7 |
| TANA Donation Form | ... | 8 |
| Interview - A Dream for a Better Life - *Swapna Kakani* | ... | 9 |
| Youth in Politics - *Susmita Kosuri* | ... | 16 |
| అంతర్యామి – యోగక్షేమాలు – ఎర్రాప్రెగడ రామకృష్ణ | ... | 20 |
| కవిత – అమ్మలు – నిషిగంధ | ... | 21 |
| కథ 2013 ఆవిష్కరణ | ... | 22 |
| అమెరికాలో అంబరాన్నంటిన ఉగాది సంబరాలు | ... | 23 |
| కవిత – మంచుపూల వాన – మమత కొడిదెల | ... | 28 |
| కథ – ఆకాశమల్లి – మండువ రాధ | ... | 29 |
| కాళహస్తీశ్వర శతకం – భక్తుడు–ఆత్మ పరిశీలన – డా. అక్కిరాజు సుందరరామకృష్ణ | ... | 34 |
| Telugu Matrimonials | ... | 38 |

# Law of Conservation of Emotional Energy

***Energy is neither created nor destroyed but can change from one form to another.***

కొంతమంది నిజజీవితంలో కలిగే బాధని (*negative energy*) ఎదుటివారికి ఉపయోగపడే (*positive energy*) సేవగా మార్చటం చూస్తే *Law of Conservation of Emotional Energy* ఇక్కడ కూడా నిజం అనిపిస్తుంది. పైదానికి ఉదాహరణలు విజయలక్ష్మి వేమూరి, హైద్రాబాద్ మరియు కోటేశ్వరరావు కందుకూరిగారు, బోస్టన్.

విజయలక్ష్మి వేమూరిగారి భర్త భారత ప్రభుత్వంలో ఐ.ఎఫ్.ఎస్. ఆఫీసరు. ఆయన హఠాత్తుగా హార్ట్ ఎటాక్‌తో మరణించారు. ఆయన చనిపోయిన తరువాత విజయలక్ష్మిగారు ఆయన ఉద్యోగం కోసం మరియు ఇతర బెనిఫిట్స్ కోసం చాలా కష్టాలు పడవలసి వచ్చింది. చదువు, డబ్బు, పలుకుబడి ఉండి కూడా చిన్నచిన్న పనుల కోసమే ఇంత కష్టపడ వలసి వస్తే, తల్లిదండ్రులు మరియు భర్త లేకుండా ఆడపిల్లలు మరియు ఆడవారు ఇంకెన్ని కష్టాలు పడుతున్నారో అనే భావనతో ఆవిడ మరికొంతమంది సహాయంతో సి.ఎస్.ఎస్. (సెంటర్ ఫర్ సోషల్ సర్వీస్) ప్రారంభించారు. దానిలో ఇప్పుడు 100 మంది అనాధ బాలికలు నివసిస్తూ చదువుకుంటున్నారు. వారు స్థాపించిన పాఠశాలలో 400 మంది బాలికలు చదువుతున్నారు. జీవితంలో దెబ్బతిన్న ఎంతోమంది వనితలు వారు స్థాపించిన లక్ష్మి గంగా స్వయంశక్తి ప్రాజెక్ట్‌లో వృత్తివిద్యలలో శిక్షణ పొందుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌కి తానా ఫౌండేషన్ మాజీ ఛైర్మన్ డా॥ ప్రసాద్ కాకరాలగారు, తానా ఫౌండేషన్ ట్రస్టీ డా॥ గంగా చౌదరి గారు, వారి సతీమణి డా॥ లక్ష్మిగారు మరియు దిలీప్ కూచిపూడిగారు కీలకపాత్ర పోషించి ఫండ్స్ సేకరించి, డొనేట్ చేయటం జరిగింది.

అలాగే రావు కందుకూరి మరియు పద్మావతిగార్లకు ఇద్దరు పిల్లలు. పాప హారిక, బాబు శేషు. శేషుకి 2010లో కాన్సర్ అని తెలిసింది. అప్పుడు అతని వయస్సు 17 సంవత్సరాలు. ఆ తరువాత 2 సంవత్సరాలకు 2012 మార్చి 9న శేషు చనిపోయాడు. ఆ బాధతో రావుగారి కుటుంబం ఎంతో కృంగిపోయింది. ఆ బాధని ఆయన సేవ (*positive energy*)గా మార్చుకొని జిమ్మీ ఫండ్ వాక్ (బోస్టన్ మారథాన్) ద్వారా 40 వేల డాలర్ల విరాళాలు సేకరించారు. తానా ఫౌండేషన్ మరియు టీమ్ స్క్వేర్‌కి వాలంటీర్‌గా పనిచేస్తూ కాన్సర్ క్యాంప్స్ నిర్వహించటంలో ఎంతో సహకరిస్తున్నారు.

ఈ విధంగా ఎంతోమంది తమ బాధని సేవగా మార్చుకొని సేవాకార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే ఎంతోమంది తమ ఆనందాన్ని పుట్టినరోజు, గ్రాడ్యుయేషన్ డే, పెళ్లిరోజు వంటి శుభ సందర్భాలలో తమకు చేతనైనంత డొనేట్ చేసి, ఎదుటివారితో పంచుకొంటున్నారు. ఆనందాన్ని, బాధని పంచుకోవటం తానా మరియు తానా ఫౌండేషన్ లక్ష్యం.

*'We Care, We Share, We Serve for Needy' is our slogan.*

*Please go to Tana.org or Tana Foundation.org and donate to any one of our projects on any occasion. Be part of the change.*

**Jayasekhar Talluri**
*Chairman*
*TANA Foundation*

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

## TANA DONATION FORM

*As you are considering making your year-end charitable contributions, please think about the various TANA Projects. Contributions to TANA are tax deductible. Tax ID: 36-3060732.*

*(Donations of more than $5,000 in a calendar year will confer a Life-time status as a Donor Life Member)*

**Two ways to donate**

*1) to donate on-line using a credit card, please go to www. tana.org/donate*

*2) use this form to send your donation by mail.*

Name (First, Last): ____________________

Address: ____________________

Email Address:____________________

Phone:____________________

I would like to sponsor the following:

- Team Square: US$__________
- TANA Patrika: US$__________
- TANA Publications: US$__________
- TANA Global Science Fair: US$__________
- TANA Backpacks: US$__________
- Telugu courses at Universities: US$__________
- Telugu On-line Projects: US$__________
- Other (Specify) ____________________: US$__________

Check Number: ____________________ (Payable to TANA)

Credit Card Number: ____________________

Billing Address: ____________________

CV Code: ____________________

*Please mail it to:*

**Mr. Madhu Tata**
Treasurer, TANA
2655 Cobb Parkway SE
Atlanta, GA 30339

Or Donate Online: www.tana.org/donate

***For any questions or comments, please send an email to president@tana.org***

# A Dream for a Better Life for All



*Swapna Kakani's relatively young life is punctuated by a series of surgeries and burdened by a special backpack she's required to wear all the time to carry her special nutrition - she was born with a congenital problem of the intestines. Swapna, whose name means dream, embraced her uniqueness to grow emotionally and intellectually, refusing to play the victim at any point, and emerged as a strong advocate for good nutrition among disadvantaged children. She graduated from The University of Alabama at Birmingham where she was chosen to deliver the undergraduate speech at the commencement ceremony of her graduating class.*

*Swapna was honored by TANA as a Youth Star during the recent International Women's Day celebration at Edison, NJ.*



*We at TANA Patrika are extremely pleased to present this personal interview with Swapna as a part of our series on exceptionally talented Telugu young people.*

***Congratulations, Swapna, on receiving the special recognition from TANA. Please tell us about your family.***

Yes, it was a great honor. Thank you. I am the daughter of Babu and Krishna Kakani, and I was born and raised in Huntsville, Alabama. My father is a businessman and my mother is a physician. She has been in private Ob/Gyn practice for over 28 years and now runs an all-female practice. My older brother Sravan is a second year Psychiatry Resident.

I've always been a part of a large family. Most of my parents' siblings live in and around Huntsville. Therefore, I've always been surrounded by a lot of aunts, uncles and cousins. Family has not only been a big factor in my childhood, but also a big source of support.

***What are some of your earliest memories? Your parents discovered your medical condition within a few days of your birth. What do you remember from early childhood?***

Because I had to receive my nutrition intravenously (IV), they kept the nutrition materials in a backpack, which I was always required to wear. My earliest memories were about learning how I had to always wear this special backpack - that it did not contain books and pencils like the other kids' backpacks; and that I could not take it off. I used to cry and throw tantrums why I couldn't take it off.

Slowly, my parents taught me that this is my food. Other parents made mac-n-cheese or sandwiches for their kids while my parents made this backpack for me. I came to accept it. Not only did I accept it, but I embraced it.









***Did it keep you confined - having to wear the backpack? Did you have to sit tight while other kids ran and played?***

On the contrary, I was always a feisty kid. Perhaps, even now (laughs). You could say, I was even a bit of a tomboy. I was in every possible sport - I played basketball, soccer, tennis. I tried to do everything to the best of my ability. In fifth grade, I tried out for a local travel soccer team - it was intense. I did everything I could to try to make the team, I even went to the coach's soccer camp. I did not make it (laughs), but I gave it a good try. Same thing with tennis too. In high school, I played four seasons of competitive tennis and went to the state competition. Even now, I stay very active. I've never let my medical condition confine me.

***How did you manage school? With the permanent backpack on one side and having to get surgeries frequently on the other- it must have been tough.***

I won't say that it has all been easy. However, I have been fortunate in so many ways and I've had the encouragement and support of many wonderful people, starting with my family. I attended Randolph School from K-12th grade. During elementary school, my parents had to explain to my home room teacher about my condition, about the backpack and such. Some of the kids used to be curious. As I walked along the corridor, someone would always ask, "What's in your backpack?" I'd shoot back a retort, something like, "It's none of your business." I was a sassy kid (laughs). But, as I got older, my friends and teachers understood my determination to live a "normal" life as much as possible. So they treated me just like any other kid, and were supportive when I had medical emergencies. I couldn't have asked for a better school environment. I was very fortunate to be surrounded by such loving people.


Because I have constant IV nutrition, I have a permanent IV, which unfortunately can get infected from time to time. When infections occur it often needs a surgery to replace. There was one occasion it got infected four times in one year - I was in the hospital every month during that period. Whenever possible, I tried to get the surgeries done in one day because I was determined to get back to school. Even when the situation demanded longer hospitalizations, the school, my teachers, and my friends were so supportive, always giving me time to make up work. I have even taken school tests in the hospital.

My sophomore year of high school, I was on

the Science Olympiad team. We had won the area competition and were going to State. I fell sick with an IV infection the week of the trip and the surgery had to be scheduled the day before the competition. I was so disappointed I had to miss a big school event because of my health.

***What happened when you went off to college? You had to move out of home, stay in a dorm - that transition must have been a challenge.***

It was a challenge in the sense I had to introduce my condition to a new set of people. Once you are in the dorm, there is not much privacy- there is always someone around. So, I had to learn to do all my medical preparation somewhat out in the open. But the great thing about it was that those friends from the first days became my closest friends and they formed my core support group when I had serious medical difficulties later.



In college also, I was very ambitious. I was a student in the Science and Technology Honors Program, which is a smaller college within the University. Through the program, I had the privilege of meeting excellent professors and completing an undergraduate thesis. My time at the university was a true learning opportunity. Not only did I learn about my physical condition, but I also learned about myself, my true passions, and what I can do and not do - the limitations that I need to accept.

***That takes a lot of maturity. From the various youtube links of your talks, we know that you are involved in some service activities. Tell us about this - how did you get interested in service? What motivates you?***









Civic engagement has always been a part of my life. My parents inspired me early on to give back. My friends joke, I would cancel a doctor's appointment over a volunteering activity. Which is very true (laughs). Since middle school, I have volunteered at a free clinic, and in high school I got involved with Habitat for Humanity. So, when I went to college, I immediately got involved with the service activities that I was already familiar with, such as Habitat for Humanity. But, I soon was introduced to ALAHASP - Alabama Hands-on Science Program, a project that teaches disadvantaged elementary school kids simple science experiments. Many of the hands-on lessons were done to show the importance of a healthy lifestyle. I began to really enjoy this experience - I found that I was good with kids and I enjoyed teaching.

Through my experience with ALAHASP and the Community Free Clinic, I learned the importance of health education. And from my own experiences, I realized the importance of nutrition; I truly believe nutrition is the foundation for several gastric and non-gastric illnesses. Therefore, I wanted to develop an educational program for balanced nutrition and preventive health care for youth.

***This is an interesting proposition. Of course, there is a lot of talk in the public space now about balanced nutrition for disadvantaged children. But how did you develop this into a workable program?***

This started as my senior project at college. So I got together with my cousin, Radhika Kakani, a chef and entrepreneur. We decided to develop a sustainable multi-disciplinary educational program, called Seed to Plate-Mobile Ethnic Garden. We created a mobile ethnic garden, and used it as a hands-on teaching tool to teach 3rd grade students at a Title 1 school. We taught them the importance of academic excellence, nutritional wellness, social well-being, and cultural awareness. We used herbs and vegetables to expand on their regular curriculum - for example, we used cilantro to teach the students about Mexico, and then with the students prepared salsa with cilantro as the star ingredient.

It is amazing to see reluctant kids try these healthy fresh foods, and then see their eyes go wide at the taste. I am currently working with another organization that is continuing the same work we started with Seed to Plate. I plan on getting a Masters of Public Health in









Health Care Organization and Policy and working with the Department of Health and Human Services.

***Is there any particular story you want to share in closing?***

Yes, there is. I want to explain that my main source of strength is my family, friends, and community. When a child battles a chronic illness, it impacts the ENTIRE family. This is not my lonely battle, but rather OUR battle. In 2010, when I was hospitalized in the ICU for 7 weeks, and I was constantly going into surgery, experiencing frequent complications, and going in and out of the hospital. I told two family friends, "I give up." They said, "Ok." They followed with, "for now." "You can give up... for now." I realized only then that it was ok to be devastated, angry, sad, and even jealous of everyone who was physically able, and was so lucky enough to be on the other side of the hospital bed. But, more importantly I could not get stuck in those thoughts. I had to focus on what I had control over even if it was minimal; and still persevere. I could not give up for them, or my family. I had to have the strength to get back up. In addition, individuals have shared in confidence their own personal battles of vulnerability to inspire me and propel me forward. They were acts of generosity that I will never forget. Those stories still inspire me today.

***You are a brave and smart young woman, Swapna. On behalf of TANA Patrika, we wish you all the best in your future projects. We are sure you will make the whole Telugu American community proud.***

Thank you so much for giving me the opportunity to share my story through the TANA Patrika. I am truly honored.




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

AILA
Member

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

WWW.JANETHALAW.COM




# YOUTH IN POLITICS

*"We're the generation, we can't afford to wait"*

***Sushmitha Kosuri***

***Medical student, Sushmita Kosuri, argues for increased involvement of Indian American youth in politics***

During the Fall of 2012, a heated presidential campaign had taken over the U.S. It was an election that would decide the fate of social issues regarding healthcare access, opportunities for prospective college students, civil rights, women's rights and so much more. I was in the middle of medical school in Dallas, Texas and also working with the U.S. Department of Education on education reform when the Secretary of Education, Arne Duncan, had offered me the opportunity to help lead President Obama's campaign in one of the most critical bell-weather counties in the nation, Hillsborough County, Tampa, Florida. On the face of it, it seemed illogical for me to take the offer. There were plenty of other candidates who were older and more experienced and who could do a better job than me. Additionally, did I really want to get involved in politics? Even if I wanted to, why now? Was it really my responsibility? And what about medical school. All these questions swarmed around in my mind.

That's when I remembered the line from one of my favorite songs by John Legend, "If You're Out There". The line goes… "The future started yesterday and we're already late." I quickly realized that's what a lot of people in this country are facing - that this was a once in a lifetime opportunity for me to help, in some small way, to help shape the course of history. I could no longer wait for tomorrow, or wait for medical school to be over. I could not wait till I was comfortably settled to start thinking about making a difference in the future. If I wanted to make sure that there was a brighter tomorrow, I needed to take every opportunity I had to work towards it now.

Every social and economic issue may not have been affecting me directly, but they were affecting my friends, my classmates, co-workers and neighbors. Therefore, I needed to care and it became important for me to step forward. I ended up joining the campaign while simultaneously balancing medical school, and it ended up being one of the most rewarding decisions I've ever made in my life.

My experience serving on the campaign in Florida helped me to realize that more Indian Americans should become




*Secretary Arne Duncan*

involved in public service. It is the one chance we have to give back on a mass scale. For young people it is also a great opportunity to develop important leadership qualities and learn about the social and economic policies affecting everyday people. However, many times, the youth take the back the seat when it comes to participating in politics. And though we are starting to see more Indian Americans in the forefront of American politics such as Gov. Nikki Haley and Gov. Bobby Jindal, we need more.

I feel that there are two obstacles that we must first overcome in order to encourage greater Indian American youth participation. We must redefine the word 'politics' and break the mental barrier that the youth are too young to create change effectively. Just the word 'politics' harbors a negative connotation; so it's no wonder why so many young people right away reject the idea of involving in politics. 'Politics' has become interchangeable with the word 'game', suggesting that it is a field that is solely concerned with verbal outdoing of an opponent, delivery of eloquent speeches to impress voters, and winning the popularity contest. And even though actions speak louder than words, the actual work of many of the greatest leaders in our world often remains hidden from the public eye. The scenes of the hours poured over rewriting policy to ensure a better future for the nation, countless meetings with citizens to listen to problems affecting the community and local families, and lobbying for the equal rights and justice for every human go unnoticed.

However, they do happen and, more importantly, that's where the real politics is - those actions do bring change. During my internship with the Secretary of Education,


Gov. Nikki Haley

Gov. Bobby Jindal


Arne Duncan, I had the opportunity to see the real hard work behind the pretty speeches. Secretary Duncan, the man behind the current U.S. education reform, traveled weekly to schools around the country. Thriving and struggling, inner-city and suburban, public and charter, Sec. Duncan met with parents, teachers, students, principals and superintendents of a wide range of schools to figure out what the US government could do to improve the delivery of education across the board and prepare students for a brighter future. At the end of every week, he would come into the office more enlightened, inspired and impassioned to keep working out the kinks in our current education system. He dedicated numerous unrecorded hours to perfecting one of his most successful initiatives, Race to the Top, which has helped to provide more funds for struggling schools and has greatly expanded the number of charter schools in the U.S.

It is important for our youth to understand that politics isn't entirely about who has the best public speaking skills or about a futile forum for bickering. Instead, the youth must understand that politics can be a catalyst for movement and ultimately it shapes the future of tomorrow. And as the youth, we naturally come armored with untamed enthusiasm, a love for learning, and that "let's change the world" spirit - all of which can help steer politics in the right direction.

The second limiting factor is our young age and relative inexperience. Sometimes, it is our inner voice that tells us that we are too young to make a difference. Many times, we lack the life experience and the strong career backed by a long journey of upward mobility. But these are just excuses for staying within our comfort zone. Regardless of our age or our background, we can all make a difference, large or small. State Representa-




tive Kesha Ram taught me just that. When she was just 24 years old, she became the youngest and only colored State Representative in the state of Vermont. She had recently graduated with high honors from the University of Vermont with the prestigious Truman Scholarship.

Raised in a home where community service was a virtue, Rep. Ram took on the challenge to give back to her peers and her school as a hardworking and uncompromising student leader throughout her undergraduate career. And once she graduated, she wanted to extend her helping hand into the community and decided to run for State Representative. Since becoming a Representative, she has been the voice for victims of domestic violence in court rooms, helped to pass bills in support for Native American rights, created a greater number of green jobs and more. Today, at the age of 27, Rep. Ram is considered a "veteran" politician with an admirable reputation for making a difference.

As young people, the hunger to create change is innate to us. And one way to channel that spirit is through public service. It is important to remember that we can be the generation that gives the word 'politics' a better meaning and that our ripe age is just a number that shouldn't be characterized as an obstacle. So, "if you're out there, tomorrow is starting now, now, now." Come, let's do something political.



*Sushmitha Kosuri was raised in the U.S. and considers Dallas, Texas as home where her family has been residing for the past 10 years. She is currently a medical student at the Georgetown University School of Medicine and works as a policy researcher for the U.S. Department of Health and Human Services in Washington D.C. She enjoys volunteering during her spare time and learning more about public health issues in addition to spending time with family and friends.*

## యువత ప్రతిభకి పట్టం

*మన పిల్లలు ఎందరో అనేక రంగాలలో అసాధారణ ప్రతిభా పాటవాలని ప్రదర్శిస్తున్నారు. ఇటువంటి అసాధారణ ప్రతిభావంతులెవరైనా మీకు తెలిస్తే దయచేసి మాకు తెలియ చెయ్యండి. తానా పత్రికలో పరిచయం చేద్దాము.*


*Please email to editor@tana.org*

## ఈ పత్రిక మీద

*ఏదైనా ఫీచర్ నచ్చిందా? ఇంకో కథనమేదైనా నచ్చలేదా? మాకు తెలియచెయ్యండి. ఒక్క ఈ-మెయిల్ చాలు.*

*editor@tana.org*

ఎర్రాప్రెగడ రామకృష్ణ






# యోగక్షేమాలు

మన పెద్దలు ఇప్పటికీ ఉత్తరం రాసేటప్పుడు, క్షేమం అని మొదలుపెట్టి ముగించేటప్పుడు యోగక్షేమాలు తెలియజెయ్యండి అని రాస్తూ ఉంటారు. ఆయనకు యోగం పట్టింది, ఆయనకు యోగించింది అనే వ్యాఖ్యలు కూడా మనం వింటూ ఉంటాం. సర్వమూ పరమాత్మయే అనే చింతనలో (అనన్యభక్తి) మనసును ఇతర విషయాలపైకి పోనివ్వకుండా జీవితాలను గడిపే భక్తుల యోగక్షేమాలను తానే వహిస్తానని స్వయంగా శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో చెప్పాడు. అసలీ యోగక్షేమాలంటే ఏమిటి?

దైవానుగ్రహం వల్ల అనండి, అదృష్టం అనండి- ఒక్కో మనిషికి ఒక్కోసారి అనుకోని లాభం చేకూరుతూ ఉంటుంది. అలా అనుకోనిది లభించడం యోగం. దాన్ని మళ్ళీ జారిపోకుండా భద్రంగానూ స్థిరంగానూ నిలుపుకోగలగడం క్షేమం.

అలాగని ఇది కేవలమూ డబ్బు వ్యవహారం కాదు. దైవానికి సంబంధించిన ఒకానొక దివ్యమైన దర్శనమో, అనుభవమో అదృష్టవశాత్తు మనిషికి లభించిందనుకోండి, అది యోగం. దాన్ని ఒక మహత్తరమైన అనుభూతిగా మలచుకొని, చిత్తంలో స్థిరపరుచుకుని. మళ్ళీమళ్ళీ దాన్ని భావన చేస్తూ ఉంటే ఆ మనిషికి ఏర్పడే స్థితి క్షేమం. అంటే, భగవంతుడి అనుగ్రహంతో లభించిన యోగస్థితిని గట్టిగా పట్టుకుని, ఆనందమయ స్థితిలో నిరంత రాయంగా నిలవడానికి సాధన చేస్తూ ఉండటాన్నే క్షేమం అనే పదానికి తాత్పర్యంగా మనం గ్రహించాలి. ఇవీ యోగక్షేమాలంటే.


సాక్షాత్కారం అనబడే దివ్యమైన అనుభవాన్నీ, దానిద్వారా పొందే బ్రహ్మానందస్థితినీ దృష్టిలో పెట్టుకునే ఆదిశంకరాచార్యుల వారు- హృది పునర్భవాభ్యాం, ఆనంద స్ఫురదనుభవాభ్యాం ... భక్తుల హృదయాలలో మరల మరల ఉదయించేవారూ, ఆనందాన్ని స్ఫురింపచేసే స్వరూపాలు కలిగినవారూ .. అయిన పార్వతీ పరమేశ్వరులకు నమస్కరిస్తున్నాను- అని ప్రార్థన చేశారు. పార్వతీ పరమేశ్వరులు మన హృదయాల్లో సాక్షాత్కరించడం కన్నా గొప్ప యోగస్థితీ, అలా స్థిరపడడం కన్నా గొప్ప క్షేమస్థితీ వేరే ఏముంటాయి?

ఈ రకమైన క్షేమస్థితిని, అంతకన్నా ముందు ఈ యోగస్థితినీ చేరుకోవడానికి చక్కని దారి ఏదైనా ఉందా అంటే, 'సేమపు తెరువొక్కటి గలదు,' అని చెప్పాడు ధర్మరాజు మహాభారతం శాంతిపర్వంలో. తెరువంటే దారి. క్షేమం పొందడానికి దారి ఒక్కటే. అనన్యమైన చింతనతో, ఏకాగ్ర చిత్తసాధనతో పరమేశ్వరుణ్ణి మన మనసులో స్థిరపరచుకోవడమే. అలా చేస్తే ఏం జరుగుతుందయ్యా అంటే- యోగక్షేమం వహామ్యహం- అని వారి యోగక్షేమాలు ఆయనే చూస్తుకుంటాడు.

కవిత

# అమ్మలు

నిషిగంధ



సగం వేసి వదిలేసిన బొమ్మల్లోకి
తోకలేని ఉడుతలూ... పేరు తెలియని పువ్వులూ
వచ్చి చేరే లోపలే
రంగులన్నీ గోడలతోనూ... గుమ్మాలతోనూ
గుసగుసలు మొదలుపెడతాయి...

అలసి అదమరిచిన
చిందరవందర ఇంద్రధనస్సు
మేలుకున్నప్పుడే
ఒక అంతఃపురంలో తెల్లవారుతుంది...
స్తబ్దత తెరలన్నీ
హడావిడిగా పక్కకి జరపబడతాయి...

శృతి చేయబడుతున్న పదాలు కొన్ని
పాలచినుకుల్లో మునకలేస్తుండగానే
చెలికత్తె రామచిలుకలు
వాలతాయి...
నాలుగ్గోడల మధ్యనో
ఉద్యానవనం పరుచుకుంటుంది...

పరుగుల చివురాకు స్పర్శలూ
నవ్వుల కోయిల పాటలతో
ఉదయాల గుండా
వసంతం వీస్తుంటుంది!

కాగితపు పోగుల కేరింతల్లో
ఇష్టమైన పండగని జరుపుకుంటూ
అక్కర్లేని విరామమొకటి ప్రకటించి
కాళ్ళ చుట్టూ చేతులేసి కావలించుకుంటుందా,
ఒకప్పుడెప్పుడో
చేస్తున్న పనాపి
బుగ్గలు పుణికి ముద్దెట్టుకున్న
అమ్మ చేతి తడి
మళ్ళీ కొత్తగా కళ్ళల్లో కమ్ముకుంటుంది!

# కథ 2013 ఆవిష్కరణ






కథాసాహితి తరఫున వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్ సంపాదకత్వంలో, తానా ప్రచురణల కమిటీ సహకారంతో 24 సంవత్సరాలుగా నిరాటంకంగా వెలువడుతున్న కథాసంకలనాల పరంపరలో రూపొందిన 'కథ-2013' సంకలనం ఆవిష్కరణ సభ నెల్లూరులో ఏప్రిల్ 13, ఆదివారం నాడు ప్రభవ సాహితీసంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ రచయిత్రి శ్రీమతి చంద్రలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ కథారచయిత శ్రీరమణ 'కథ 2013' సంకలనాన్ని ఆవిష్కరించారు. మంచి కథలతో మంచి సాహిత్యం, మంచి సాహిత్యంతో మంచి సమాజం ఏర్పడతాయని, కథ మంచి ఆలోచనలు రేకెత్తించాలని రచయిత శ్రీరమణ తమ ప్రసంగంలో చెప్పారు. యువ రచయితలు వారి భావాలను స్వేచ్ఛగా వ్యక్తంచేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయే కథలు రాయాలని ఆయన సూచించారు. సమాజంలో మంచి, చెడు రెండూ ఉంటాయి. ఎప్పుడూ చెడునే వెతకొద్దు. మంచివారిని మరవొద్దు. వారి గురించి తెలుసుకోవాలి, ఆ మంచిని సమాజానికి కథల రూపంలో చెప్పాలి. మంచి కథలే మంచి సమాజానికి మార్గ నిర్దేశకాలు అన్నారు.

రచయిత ఎంచుకునే ఇతివృత్తం బలంగా, శైలి సరళంగా ఉండాలని సాహితీవేత్త శివారెడ్డి చెప్పారు. దేశంలో 24 ఏళ్లుగా నడుస్తున్న సాహితీ కథాసంకలనం తమదొక్కటేనని కథాసాహితి సంపాదకులు వాసిరెడ్డి నవీన్ తెలిపారు. పాఠకులు పుస్తకాలు కొని చదవాలని, మిత్రులకు మంచి పుస్తకాలను బహూకరించాలని ఆయన సూచించారు. ఈ సంకలనాన్ని డా॥ వి. చంద్రశేఖరరావు సమీక్షించారు. వి. ప్రతిమ కథాసాహితితో తమకున్న అనుబంధాన్ని వివరించారు. గొప్ప కథ గొప్ప అన్వేషణ నుంచి పుడుతుందని, అలాంటి రచయితలను అన్వేషించి వారి రచనలను సమాజానికి తెలపడమే తమ లక్ష్యమని పాపినేని శివశంకర్ చెప్పారు. ప్రభవ నిర్వాహకురాలు, రచయిత్రి చంద్రలత మాట్లాడుతూ- పిల్లల్లో సృజనాత్మక వికాసానికి కథాపఠనం మంచి మార్గమన్నారు. అనంతరం జరిగిన రచయితలతో ముఖాముఖి కార్యక్రమంలో మధురాంతకం నరేంద్ర, ఆర్.ఎం. ఉమామహేశ్వరరావు, స.వెం. రమేష్, చంద్రశేఖరరావు, సత్యవతి, ప్రతిమ, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

ఈ సంకలనంలోని అమెరికా తెలుగు రచయితలు అనిల్ ఎస్. రాయల్, యాజి రాసి పంపిన కథా నేపథ్యాలను చంద్రలత చదివి వినిపించారు.

**తానా ఆర్థిక సహకారంతో వెలువడుతున్న ఈ పుస్తకం కావలసిన వారు తానా ప్రచురణల కమిటీ పేరున ఈ క్రింది అడ్రస్‌కు 12 డాలర్లకు చెక్కు పంపి తెప్పించుకోవచ్చు.**

**V. Chowdary Jampala**
**20374, Buckthorn Ct.,**
**Mundelein, IL 60060**

# అంబరాన్నంటిన
# ఉగాది సంబరాలు




ఉత్తర అమెరికాలోని వివిధ ప్రాంతాలలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలు, భువన విజయాలు, అవధానాలు, బాలల ఆటపాటలతో ఉత్సాహభరితంగా సాగిన ఈ వేడుకల విశేషాలు మీకోసం...

# ఆల్బనీ తెలుగు అసోసియేషన్




న్యూయార్క్ రాష్ట్ర రాజధాని, అల్బనీ నగరంలో ఆల్బనీ తెలుగు అసోసియేషన్, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సహాయ సహకారాలతో ఉగాది ఉత్సవాలను ఏప్రిల్ 5న అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు తానా అధ్యక్షులు




శ్రీ నన్నపనేని మోహన్‌గారు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన తానా చేస్తున్న పలు సేవా కార్య క్రమాలను సభ్యులకు వివరించారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రతి తెలుగువారు పాల్గొనవలసిందిగా ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఈ ఉత్సవాలలో భాగంగా అల్బనీ తెలుగు అసోసియేషన్ సభ్యులు, చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన ప్రముఖ సినీగాయని కౌసల్య, వర్ధమాన గాయకుడు




పృథ్వీచంద్ర తమ పాటలతో ప్రేక్షకులను ఉర్రూత లూగించారు. నటుడు, మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి తన ప్రదర్శనతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. ముఖ్యంగా ఆయన ఆడవేషంతో ప్రదర్శించిన లఘునాటిక ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

చివరగా ప్రత్యేక ఆహ్వానితులను సంస్థ అధ్యక్షులు శ్రీ నాదెళ్ల శ్రీనివాస్‌గారు శాలువలతో, జ్ఞాపికలతో సత్కరించారు. సుమారు 1000 మంది హాజరైన ఈ కార్యక్రమం అల్బనీ తెలుగు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పూర్ణ ఇలిపిలగారి వందన సమర్పణతో విజయవంతంగా ముగిసింది.

# తెలుగుభారతి సంస్థ, సియాటిల్





సియాటిల్ నగరంలో తెలుగుభారతి సంస్థ మార్చి 29 వ తారీఖున బెల్వ్యూ బహాయి సెంటర్‌లో జయనామ సంవత్సర ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బే ఏరియాలో సుప్రసిద్ధులైన బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకటశాస్త్రిగారు వేదపఠనం, పంచాంగ శ్రవణం చేశారు. బాలబాలికల నృత్యం, శాస్త్రీయగానం అలరించాయి. తొమ్మిదిమంది కవులతో ఉగాది కవి సమ్మేళనం 'భువన విజయం'గా ప్రదర్శింపబడినది. అల్లసాని పెద్దన్నగా అర్చకులు శ్రీ ఉదయభాస్కర దీక్షిత పరాశరంగారు, తెనాలి రామకృష్ణగా బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకటశాస్త్రిగారు, మాదయ్యగారి మల్లనగా డింగరి మురళీమోహన్‌గారు, నంది తిమ్మనగా బులుసు మల్లికార్జునగారు, ధూర్జటిగా తెన్నేరు మారుతిగారు, రామరాజ భూషణుడిగా లంకా రవీంద్రగారు, అయ్యలరాజు రామభద్రుడిగా కొండేటి సురేష్‌గారు, పింగళి సూరనగా నీహారిణిగారు, కృష్ణదేవరాయలుగా పొక్కునూరి సందీప్‌గారు వ్యవహరించారు.

కృష్ణదేవరాయలు ఆంధ్ర మహావిష్ణువుకి నమస్కరించి, 'తెలుగదేలయన్న' అనే అమరమైన పద్యాన్ని అభినయించి, శారదస్తుతితో సభను ఆరంభించగా, తెనాలి రామకృష్ణ 'మేక తోకకు మేక' అంటూ సభలోకి వచ్చారు. రాయలు 'మేక, తోక' ఏమిటి అంటే ఒక mac bookని, దాని chargerని చూపించి చమత్కరించారు. తిమ్మన 'సియాతలం' అంటే సీతాదేవి స్థలం అంటూ బృహత్సియాటిల్ ప్రాంతాలను భారతదేశ భాగాలతో పోలుస్తూ మాతృభూమిని గుర్తు చేశారు. రామకృష్ణ కవి ప్రజలు ఎలాగ నడుచుకోవాలో సూచనలిస్తూ చక్కని కవితను వినిపించారు. రబీంద్రనాథ టాగోర్ రచించిన గీతాంజలిలోని 'Where the mind is without fear' అనే పద్యాన్ని పెద్దన అనువదించగా, ధూర్జటి అమ్మవారికి ఉన్న 'జయ' అనే నామాన్ని అన్వయిస్తూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. మల్లన గారు మన భారతదేశపు క్రికెట్టుని 'ఇంట పులులు, బయట పిల్లులు' అని హాస్యంగా విమర్శిస్తూ వ్రాసిన పద్యానికి మంచి స్పందన లభించింది. రామకృష్ణ కవి అమెరికాకి వచ్చి ఆయన చూసిన అనేక వింతలను హాస్యంగా వర్ణిస్తూ చెప్పిన కవితకు సభ చప్పట్లతో మార్మోగింది.

సమస్యాపూరణంలో 'మందు కొట్టి మగువ మంచ మెక్కె' అనే ప్రశ్నకు భూషణులు పద్యంలో సగం శృంగారరసం నింపి చివరి పాదంలో 'చీమలను తోలడానికి మందు కొట్టి మంచమెక్కింది' అంటూ చమత్కరించారు. 'సొరకాయకు బీరకాయ సోదరు డయ్యెన్' అనే సమస్యకు ధూర్జటి 'సొరకాయ, బీరకాయ కలిపి సాంబార్ వండి తింటే, రెండూ ఒకే

ఉదరంలో చేరి సహోదరులయ్యాయి,' అని సమర్థిం చారు. 'చెప్పులు చేతఁబట్టుకుని చెంగట నిల్చెను నాయకా గ్రణుల్' అనే సమస్యకు భూషణులు 'కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పు తన పార్టీ చిహ్నంగా తెచ్చుని, అది పట్టుకుని వోట్ల కోసం తిరుగుతున్నాడు,' అని పూరించారు. కవు లందరూ ఎంతో సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రేక్షకు లను నవ్విస్తూ, ఆలోచింపజేస్తూ సభను నడిపించారు.

'కుండకుంభమన్న కొండపర్వతమన్న' అనే పద్యాన్ని తెలుగు మాండలీకాలకు అన్వయించమనగా సూరన, మల్లన ఇద్దరూ తెలంగాణ, సీమాంధ్ర ప్రాంత మాండలీకాలకు అన్వయించి హృద్యంగా చెప్పారు.

తొవ్వ దారి యన్న తొక్కు పచ్చడి యన్న
దూప దాహ మన్న దొకటి కాదె
మాటలిట్లు వేరు మరి భావమొక్కటే
తెలుసుకొనుచు మసర తెలుగువాడ!

సభ ఆద్యంతం ఆసక్తిగా, భాషాసంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ హాస్యభరితంగా సాగింది.

ఈ పండుగ కార్యక్రమాల నిర్వాహకులు శ్రీకాంత సత్యనారాయణగారు కవుందరినీ సత్కరించారు.

## టాస్క్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు






దక్షిణ కాలిఫోర్నియా తెలుగు సంఘం (టాస్క్) అధ్వర్యంలో లాంగ్ బీచ్‌లోని జోర్డాన్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 5 న జయనామ సంవత్సర ఉగాది వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీమతి లయ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పండిట్ నరసింహాచార్యులు గారు పంచగ్రశ్రవణం నిర్వహించారు. శివస్తుతి, భరత నాట్యం, లలిత కామేశ్వరిగారు, రమాకుమారిల నేత్రావధానం, పుష్పావధానం, అంగుష్ఠావధానం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అనంతరం 9 మంది ప్రవాసాంధ్ర బాల బాలికలు బాలావధానం కార్యక్రమం నిర్వహించి వారి ప్రతిభని చాటు కొన్నారు. 'అమెరికా తరగతిలో ఒకరోజు' అనే హాస్యనాటిక, కృష్ణప్రసాద్, మణిశాస్త్రిల సంగీత విభావరి, అన్నమాచార్య కీర్తనలు అలరించాయి. ఉగాది కవితల పోటీ విజేతలను ప్రకటించారు. కలైమామణి డాక్టర్ సింధూరి జయసింఘేగారి అధ్వర్యంలో కాళింగ మర్దనం శాస్త్రీయ నృత్యం, చిన్నారుల ఫాషన్ షో వంటి కార్యక్రమాలు వేడుకలకు ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. టాస్క్ అధ్యక్షుడు ప్రసాద్ రాణి ప్రవాసాంధ్రులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు ప్రసంగంలో భాగంగా ఆయన వేడుకల నిర్వహణకు తోడ్పాటు అందించిన సలహా సభ్యులు, దాతల బృందానికి, డాక్టర్ ప్రేమసాగర్ రెడ్డి, డాక్టర్ నక్కా శ్రీనివాస్, డాక్టర్ జీరెడ్డి ప్రసాద్‌రెడ్డి, గుమ్మడి ధర్మారెడ్డి, బండ మల్లిక్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి సహకరించిన కార్యకర్తలందరికి దక్షిణ కాలిఫోర్నియా తెలుగు సంఘం ప్రెసిడెంట్ ప్రసాద్ రాణిగారు, వైస్ ప్రెసిడెంట్ మల్లిక్ బొంతుగారు, సెక్రటరీ రామ్ కొడితలగారు, పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ కోమటిరెడ్డిగారు, కోశాధికారి జైపాల్‌గారు కృతజ్ఞతలు తెలియచేశారు.



# ట్రాయ్ ఉగాది వేడుకలు

మిషిగన్‌లో ట్రాయ్ తెలుగు అసోసియేషన్ జయనామ ఉగాది వేడుకలను ఏప్రిల్ 5వ తారీఖున స్థానిక ఏథెన్స్ ఉన్నత పాఠశాలలో ఆనందోత్సాహాలతో నిర్వహించింది. సంస్కృతీ సాంప్రదాయాల సమాహారమైన ఈ కార్యక్రమానికి ట్రాయ్ నుండే కాక చుట్టుపక్క ప్రాంతాల నుండి కూడా అనేక తెలుగు కుటుంబాలు హాజరయ్యాయి. తెలుగు సాంస్కృతిక స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సదుద్దేశంతో తొమ్మిదేళ్ళ కిందట ప్రారంభమైన ఈ సంస్థ, తెలుగు చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే అనేక కార్యక్రమాలను నిర్మించి, ప్రదర్శించి పలువురి మన్ననలు పొందింది. ప్రతీ సంవత్సరమూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని రూపొందించి నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈసారి భారతీయ నృత్యరీతుల్ని నేటి తరానికి పరిచయం చేయాలని అనేక నృత్య సాంప్రదాయాలతో కార్యక్రమాన్ని రూపొందించింది. దాదాపు 150



మంది చిన్నారులు ఈ నృత్య విభావరిలో పాలు పంచుకొన్నారు. అందులో ప్రముఖంగా 'తెలుగు వైభవం' అన్న కూచిపూడి నృత్య ప్రదర్శన తెలుగు సాంప్రదాయ వైభవాన్ని ఆవిష్కరించింది. అంతరించిపోతున్న అనేక సాంప్రదాయల మధురిమ ఎంత గొప్పదో ఈ నృత్యనాటిక ప్రదర్శించింది.

అలాగే మరో నృత్యనాటిక 'పంచభూతం' ఆధునిక, సాంప్రదాయ నృత్యరీతుల సమ్మేళనాలను ఆవిష్కరించి ప్రేక్షకులను రంజింపజేసింది. తర్వాత జరిగిన సంగీత విభావరి తెలుగు లలిత సంగీత మధురిమలను చవిచూపింది. సిలికానాంధ్ర చిన్నారులు ప్రదర్శించిన 'కాకతీయ వైభవం' తెలుగు చారిత్రక వైభవాన్ని నేటి తరాలకు పరిచయం చేసింది. ప్రవాసంలో జన్మించిన చిన్నారులు అలవోకగా తెలుగు సంభాషణలు చెప్పడం ప్రేక్షకులను ఆనంద పరవశుల్ని చేసింది. సంస్థకు వెన్నుదన్నుగా నిలిచిన స్వచ్ఛంద కార్యకర్తలను ట్రాయ్ తెలుగు అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఉగాది పచ్చళ్ళతో, షడ్రుచులతో వండి వార్చిన అచ్చమైన తెలుగు భోజనం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి దోహదం చేసిన అందరికీ ట్రాయ్ తెలుగు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.

కవిత

# మంచుపూల వాన

మమత కొడిదెల

చలి చల్లిన మగతలో
బూడిదరంగు దుప్పట్లో
ముడుచుకుని ఉంది లోకం.
రోడ్డుపక్క చెట్టుకొమ్మపై
ఓ నీలి ఈకలపిట్ట
ఆ పిట్టను చూస్తూ
వచ్చిన పని మరిచిపోయి
బాల్కనీలో ఓ నల్లకోటు పిల్ల
తప్ప, మరే
చీమ కదలని స్తబ్దత.
ఆ నిశ్శబ్దచిత్రం లోంచి
అహంకారంతో దూసుకెళ్ళిన కారు
రేపిన క్షణకాలపు అలజడిలో
ఊగిన కొమ్మపై సర్దుకుంటూ
రెక్కలార్చింది పిట్ట
అప్పుడే
గిరికీలు కొడుతూ
నింగి నుంచి రాలిన
మొదటి మంచుబిందువును
నాలికపై ఒడుపుగా పట్టేసి
కిలకిలలాడింది చిన్నారి.
నిండు మబ్బులు కమ్మిన ఆకాశం
పులకరించిందో ఏమో
ఇక రోజంతా
ఒకటే
మంచుపూల వాన






# ఆకాశమల్లి

మండువ రాధ





ఒంగోలులో పుట్టి పెరిగిన మండువ రాధ రిషివ్యాలీ స్కూల్లో తెలుగు ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నారు. కథలు, కవితలతో పాటు పిల్లల కథలు, మ్యూజింగ్స్, సమీక్షలు కూడా వ్రాస్తుంటారు. ఆ'రాధ'న బ్లాగును నిర్వహిస్తున్నారు. నివాసం మదనపల్లె.

గుట్టదారిలో వెళ్ళే వాళ్ళందరూ నన్ను దాటుకునే వెళ్ళాలి. నా కుడివైపుగుండా పోయే ఆ దారిలో వసంతమంతా పూలు రాలు స్తూనే ఉంటాను. ఆ దారిలో వెళుతూ క్రింద రాలిన పువ్వులను ఏరుకుంటారు కాని ఒకరన్నా ఒక్క సారన్నా తల పైకెత్తి నా కొమ్మలను, పువ్వులను చూడరు. చంద్రుడికి మాత్రం నేనంటే ఎంత ఇష్టమో! నా కొమ్మల మధ్యకే వచ్చి కూర్చుంటాడు. ఆకాశమల్లెలలోని తెల్లదనా న్నంతా గ్రోలి ధరణికి ఇవ్వాలని ఆశ అతనికి. వసంతంలో అయితే నన్ను అసలు వదలడు.

ఇవాళ తీరిగ్గా వచ్చిన చంద్రుడు, "ప్రియ నేస్తమా! ఎందుకు ఎప్పుడూ ఎవరికోసమో ఎదురుచూస్తూ వుంటావు? రోజూ నీ దగ్గరకు వస్తున్న నాతో స్నేహం చేయలేవా?" అని అడిగాడు.

"చంద్రమా! నేను నీతో స్నేహం చేయలేదా? నిజం చెప్పు. నేను కదా ఎదిగి ఎదిగి నీ స్నేహం కోసం నీకు దగ్గరగా వచ్చింది? నీ స్నేహ సౌభ్రాత్రంతోనే ఆకాశమల్లెలు ఇంత అందంగా, తెల్లగా ఉన్నాయి తెలుసా! కాని ఎందుకో మరి- ఎవరైనా నన్ను కళ్ళెత్తి చూడాలనీ, మల్లెలతో అలంక రింపబడిన నా కొమ్మల అందాన్ని మెచ్చి నన్ను ఆలింగనం చేసుకోవాలనీ కోరికగా ఉంది," అన్నాను.

ఆ వసంత తొలిఝాము వేళ నెమ్మదిగా కదులు తున్న గాలి నా మాటలను ఆగి వింటున్నది. పచ్చని లేత చిగుళ్ళు, అర విచ్చుతున్న పువ్వులు మంచుతో తడుస్తూ నా మాటలకు కళవళపడ్డాయి. చంద్రుడు దిగులుపడుతూ తప్పుకున్నాడు. సూర్యుడు మెల్లమెల్లగా పైకి సాగుతూ చెట్లకు రంగులద్దాలని ప్రతి రెమ్మ తేమని తుడుస్తున్నాడు. తడిసిన నేల ఆరుతున్నపుడు వచ్చే వాసనని ఆస్వాదిస్తూ నన్ను నేను ఉత్సాహపరుచు కుంటున్నాను. మరిన్ని పువ్వు లను విప్పారుస్తున్నాను.

గుట్టలో ఉన్న జంతువులన్నీ ఒళ్ళు విరుచుకుంటు న్నాయి. పక్షులు బయటకు వెళుతూ పిల్లలకు జాగ్రత్తలు చెప్తు న్నాయి. సీతాకోకచిలుకలు నన్ను దాటి పైకి ఎగరాలని ప్రయత్ని స్తున్నాయి. మల్లెల మీద కాసేపు కూర్చుని మళ్ళీ లేస్తున్నాయి. ఎంతందంగా ఉందో ఆ దృశ్యం! తెల్లని నా ఆకాశమల్లెల మీద రంగురంగుల సీతాకోకచిలుకలు. తనివి తీరా చూద్దామనుకునే లోపు ఎగిరిపోతున్నాయి. అబ్బబ్బ! నిలకడ ఉండదా వీటికి?

మధ్యాహ్నమయింది. సూర్యకిరణాలతో గుట్ట వేడెక్కుతోంది. పొదల మధ్య ఉన్న కాలిబాట మీద మనుషుల అలికిడి విన్న పక్షులు, పిట్టలూ గాఢ నిశ్శబ్దం లోకి వెళ్ళిపోయాయి. ఆకులు కదలకుండా చూస్తున్నాయి. ఉడతలు మాత్రం ఏదో పెద్ద పనిలో ఉన్నట్లు ఆ చెట్టుకీ ఈ చెట్టుకీ మధ్య గిరికీలు కొడుతూ తిరుగుతున్నాయి. వచ్చేది ఎవరో చూద్దామని మెడని నిక్కపరుచుకుని చూశాను. ఉహు! నాకు కనపడలేదు. వాళ్లు ఇంకా కింద రాళ్ళగుట్టనే దాటలేదు. అది దాటితే గాని నాకు కనపడరు.

ఆ దారిలో పోయే వాళ్ళందరినీ ఆసక్తిగా గమని స్తుంటాను. నా పువ్వులను మృదువుగా ఎత్తుకుంటున్న వాళ్ళల్లో ఎవరైనా ఆ చేతులతో నన్ను చుట్టేసి నా వైపు చూస్తే వారి వదనాన్ని నా మల్లెలతో అభిషేకించాలని నా కోరిక. అది ఎప్పటికైనా తీరేనా? గుండె గొంతులో కొట్టాడింది.

అరుగో! కనపడ్డారు ఇద్దరూ. ఆహా! ఆ అమ్మాయి ఎంతందంగా ఉంది!? ప్రక్కన అతను ఆమెని ఆనుకుని, పొదువుకుని నడుస్తున్నాడు. మళ్ళీ ఇద్దరూ నిలబడి ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటూ ఏవేవో కబుర్లు చెప్పు కుంటున్నారు. ఆమె సిగ్గుతో అతని భుజం మీద వాలి పోయి నవ్వుతోంది.

"ఇప్పుడే ఇక్కడే, నువ్వు నాకు కావాలి," అంటున్నాడు.

"ఊహు! వద్దు," అంటూ నా వైపుకి పరిగెత్తింది. ఇంకొక్క అడుగు వేస్తే క్రింద పరుచుకుని ఉన్న ఆకాశ మల్లె లలో ఆమె పాదాల గుర్తులు పడేవే. కాని అతను వచ్చి ఆమె నడుముని పట్టేసుకున్నాడు. ఆమెని తన వైపుకి తిప్పుకుని ఆమె మెడలో తల దాచుకున్నాడు. చెవి కొనను మునిపంటితో కొరుకుతూ "ప్లీజ్! రేణూ! ఇప్పుడే," అంటున్నాడు.

మేఘాలు సూర్యుడిని కప్పేశాయి. గాలి చెట్ల కిందకి చేరి మెల్లగా మందంగా ఊగుతుంది. ఇద్దరూ వంగి పూలను ఏరి ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. తల మీద

పడిన పూలతో ఆమె అందం ద్విగుణీకృతమైంది. పూల సుగంధం ఆమె మేనుని మైమరిచేట్లు చేశాయేమో! మత్తుగా కళ్ళు మూసు కుంది.

ఆమెనే చూస్తున్న అతని కళ్ళల్లో ఉద్రేకం స్పష్టంగా కనిపిస్తోంది. సింహం లేడిని లాక్కుని పోయినట్లుగా అతడు ఆమెని నా ఎడమ వైపుకి లాక్కొచ్చాడు. ఒత్తుగా పరుచుకొని ఉన్న మల్లెలపైన ఆమెని పడవేసి ఆమె ప్రక్కన చేరాడు. అతడి చేతులు ఆమెని ఎక్కడెక్కడో తడుముతున్నాయి. అతని చేతిలో ఆమె బొమ్మలాగా ఒదిగిపోతోంది. సన్నని నిట్టూర్పులూ, మోహావేశపు మూలుగులూ ఆ మధ్యాహ్న నిశ్శబ్దానికి కొత్తగా ఉన్నాయి. ఆ సమయంలో వాళ్ళు నా వైపు చూడరని తెలిసి కూడా చూస్తారేమోనన్న ఆశతో నా కొమ్మలను ముందుకు వంచి వారినే చూస్తున్నాను. అతడు ఆమెని లోబరుచుకున్నాడు.

నా చుట్టూ ఏదో మార్పు. వంగి ఉన్న నేను ఉలిక్కి పడి తల పైకెత్తాను. దిగులు నన్ను కమ్మేసింది. చైతన్యంలో ఊగిస లాడవలసిన ప్రకృతి విభ్రాంతి నొందుతోంది. సూర్యుడు మండిపడుతూ మబ్బుల్లోంచి బయటపడ్డాడు. గాలి సెగలు రేపుతోంది. పక్షులన్నీ ఆందోళనతో కూడిన గొంతుతో కీచు మంటున్నాయి. మైకపు అలలతో ఈదు లాడుతున్న ఆ ఇద్దరికీ ఇవేమీ పట్టలేదు. ఈది ఈది అలిసిన శరీరాలు బరువెక్కాయో తేలిక య్యాయో గాని నిశ్చలంగా పడి ఉన్నాయి. వెల్లకిలా పడుకుని కళ్ళు మూసుకుని ఏవేవో లోకాల్లో విహరించిన వాళ్ళిద్దరూ ఒక్కసారిగా కళ్ళు తెరిచి నన్ను చూశారు.

విభ్రాంతి నొందిన ప్రకృతిలో భాగంగా మ్రాన్పడి పోయిన నేను వాళ్ళు నా వైపు చూసినా నా మల్లెలతో అభిషేకించలేకపోయాను. ఎన్నాళ్ళగానో ఎదురుచూస్తున్న నా కోరిక తీరిందనే విషయాన్ని నేనసలు గుర్తించలేదు.

సూర్యుడు అలిగినట్లుగా కొండల వెనక్కి మరలి పోతున్నాడు. ఆమె లేచి కూర్చుని బట్టలు సర్దుకుంది. అతని గుండె లపై చెయ్యి వేసి, "చక్రీ! ఆలశ్యమవుతోంది వెళదాం పద," అంది నిలబడుతూ. అతడు లేచాడు. ఆమె జడకీ, బట్టలకీ అతుక్కున్న పూలని యాంత్రికంగా దులిపాడు.

వచ్చేప్పుడు అపురూపంగా పట్టుకుని ఆమెని నడి పించిన అతను ఇప్పుడు ఆమెని పట్టించుకోకుండా వడివడి గా నడుస్తున్నాడు. మెల్లగా, అలసటగా నడుస్తున్న ఆమె అతనిని అందుకోవాలని విఫలయత్నం చేస్తోంది.

నడుస్తూ నడుస్తూ మధ్యలో ఆగిన ఆమె కోసం-ఎక్కడ వాడక్కడే నిలబడ్డాడు కాని వెనక్కి తిరిగి ఆమె దగ్గరకు రావడం లేదు. అతని ఉదాసీనతని గమనించిన ఆమె అతడిని ఏవో బంధాల్లో ఇరికించాలనే తాపత్రయం తో ఆగిన చోటే కూలబడి చేతులతో ముఖం కప్పుకుని ఏడవ సాగింది. అతడు తప్పదన్నట్లుగా ముఖం పెట్టి వెనక్కి ఆమె దగ్గరకి వచ్చాడు. ముఖం మీద నుండి ఆమె చేతులను తొలగించాడు. ఏదో చెప్తున్నాడు. ఆమె కళ్ళు తుడిచి తన గుండెలకు హత్తుకున్నాడు. దు:ఖాన్ని మరిచి ఆమె అతని వెనక నడిచింది. కసాయి వాడిని నమ్మి అనుసరించే గొర్రె గుర్తొచ్చింది నాకెందుకో ఆ క్షణంలో.

## 2

తర్వాత చాలా రోజుల వరకూ ఆ దారిలో ఎవరు వచ్చినా వాళ్ళిద్దరేమోనని నేను ఆశగా చూస్తూనే ఉన్నాను. వాళ్ళ కోసం ఎదురుచూస్తూ- చూస్తూ నేను నిరాశలో మునిగిపోయానో లేక మొట్టమొదటిసారి కళ్ళెత్తి నన్ను చూసిన వాళ్ళని నా పూలతో అభిషేకించలేకపోయాననో - ఏమో ఎందుకో తెలియదు ఆరోజు వాళ్ళు వెళ్ళిపోయి నప్పటి నుండీ ఏదో దిగులు నన్ను కమ్మేసింది.



సీతాకోకచిలుకలు నా దిగులుని పోగొట్టాలని నా పూలపైన ఎక్కువ సమయం గడుపుతున్నాయి. చంద్రుడు నిశ్చలంగా నా కొమ్మల్లోనే దాగి నా పూలకి మరింత తెల్లదనాన్ని అద్దు తున్నాడు. ఇవేమీ పట్టని నేను నా ఆలోచనలతో మౌనినయ్యాను.

ఎండాకాలపు సూర్యుడు వేడిని కుమ్మరిస్తూనే వున్నాడు. గాలి సూర్యుడి తాపానికి కుతకుతా ఉడికి పోతుంది. రోజులు గడుస్తున్నాయి. పచ్చని ఆకులు రక రకాల రంగుల్లోకి మారిపోతున్నాయి. గుట్టలోని చెట్లు క్రమంగా మోడులయిపోతున్నాయి. నేను నా పువ్వులను కోల్పోతున్నాను.

చిటారుకొమ్మన మిగిలిన రెండు పువ్వులూ నా మౌనాన్ని అసహనంగా చూస్తున్నాయి. "ఎందుకలాగు న్నావు? కనీసం మాకు వీడ్కోలు చెప్పాలనైనా లేదా? నువ్వెందుకు దిగులుగా ఉన్నావో మాకు తెలుసు. కాని వచ్చే పువ్వులు నిన్ను చూసి ఎంత బాధపడతాయి? నీకు పుట్టినందుకు అవి సంతోషం అంటే ఏమిటో తెలియక నిర్భాగ్యులుగా మారిపోవా? సొగసుగా, అందంగా వెలిగి పోవలసిన పువ్వులు వడలినట్లు అయిపోవా?" అంటూ తటాలున రెండూ ఒకేసారి రాలిపోయాయి.

'వడలినట్లు' అన్న మాటలు నన్ను ఎంతో బాధ పెట్టాయి. ఆరోజు వారిద్దరి కలయికని మెచ్చని సూర్యుడు ఎంత మండిపడ్డాడో!? ఆ ఎండకో, మరెందుకో వడలి పోయిన ఆమె ముఖం గుర్తొచ్చి నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

ఆకాశం ఒక్కసారిగా ఉరిమింది. రివ్వున వీస్తున్న చలి గాలితో ముసురు. వదలకుండా హోరున వాన కురుస్తూనే ఉంది. నా కన్నీళ్ళు వానలో కలిసిపోయాయి. క్రిందపడ్డ పువ్వులు మెత్తగా అయి వరద వెంబడి వెళ్ళి పోయాయి.

రాత్రంతా కురిసిన వాన నన్ను ప్రక్షాళించి వేకువ ఝామున వీడ్కోలు తీసుకుంది. ఆకాశం ఉండుండి మెరు స్తోంది. వాన చినుకులు కొమ్మల నుండి బొట్లుబొట్లుగా రాలు తున్నాయి.

కన్ను పొడుచుకున్నా కానరాని చీకట్లో దారి చేసు కుంటూ రెండు లైట్లు గుట్టదారిలో వెలిగాయి. అడుగుల చప్పుడు వినిపించింది. ఆమే- మెరుపులో స్పష్టంగా చూశాను- ఆ అమ్మాయే. చేతిలో గుడ్డలో చుట్టిన శిశు వు. గుండెకు అదుముకుని నడుస్తోంది. ప్రక్కనే మధ్య వయస్కురాలు. ఆమె పోలికలతో ఆమెలాగే ఉన్న ఆవిడ ఆమె అమ్మేమో!? ఇద్దరూ నాకు దగ్గరగా వచ్చారు. నా గుండె నిండా ఏవేవో భావాలు. వాళ్ళేం చేయబోతున్నారో ననే ఆందోళనతో కూడిన ఉత్కంఠ నన్ను చుట్టేసింది. తన చేతిలో ఉన్న శిశువుకి ముద్దిచ్చి కన్నీళ్ళు కారుస్తూ శిశువుని తన అమ్మకిచ్చి అతనితో కలిసిన చోట్లో నాకు ఎడమ వైపున మెత్తని గుడ్డ పరిచింది. ఆమె అమ్మ శిశువుని గుడ్డ మీద పడుకోబెట్టింది. పై గుడ్డ తొలగించి విదిల్చి చక్కగా బాబుకి చుట్టింది. బాబే. గుడ్డ తొలగించినపుడు చూశాను. కళ్ళూ, గుప్పెళ్ళూ మూసుకున్న ఆ బాబు ముఖంలో ఎంత నిశ్చింత? హాయిగా, అమాయ కంగా నిద్రిస్తున్నాడు. అక్కడే కూర్చుని నిశ్శబ్దంగా ఏడుస్తున్న ఆమెని పట్టి లేపుతూ, "పద! తెల్లవారితే ఎవరైనా చూస్తారు," అంది ఆమె తల్లి.

బాబుని వెనక్కి తిరిగి చూసుకుంటూ, హృదయ విదా రకంగా ఏడుస్తూ తన తల్లితో కలిసి వెళ్ళిపోయింది. వాళ్ళు వచ్చి నపుడు ఆగిన నా గుండె వాళ్ళు రాళ్ళగుట్ట దిగి వెళ్ళగానే కొట్టుకోవడం ప్రారంభించింది. 'అయ్యో! బిడ్డను వదిలి వెళుతున్నారేమిటి?' ఆవేశంతో, ఆక్రోశంతో నా గుండెలు ఎగిసి పడుతున్నాయి. నా కొమ్మలు బరువై బాబునే చూస్తూ వాలిపో తున్నాయి.

ప్రభాత భానుడు తన కిరణాలతో తడిని పీల్చుకోవ డానికి వస్తున్నాడు. ఆకాశంలో ఒక్క మబ్బుతునక కూడా లేదు. గాలి కూడా వేడెక్కి బాబుకి వెచ్చదనాన్నివ్వాలని ఊగు తోంది. పిట్టలూ, పురుగులూ, పక్షులూ, ఉడతలూ నిశ్చేష్ట పడి కదలకుండా బాబునే చూస్తున్నాయి. భయ వ్యాకులమైన నా మనస్సు నా స్వాధీనంలోలేదు. సహాయం కోసం చుట్టూ చూస్తున్న నాకు పిచ్చిపట్టినదానిలా వెనక్కి పరిగెత్తుతున్న ఆమె కనిపించింది. ఆమె వెనకనే ఆమె అమ్మ, "ఆగమ్మా! నా మాట విను," అంటూ ఆమెని వెంబడిస్తోంది.

పరిగెత్తి పరిగెత్తి అలిసిన ఆమె అలాగే నేలమీద చతికిల పడి బిడ్డని కౌగలించుకుని, నిద్రపోతున్న బిడ్డకి

ఎగిసిపడు తున్న రొమ్ముని అందించింది. కాసేపట్లో అక్కడికి చేరిన ఆమె అమ్మ కూతురిని చూస్తూ స్థాణువై నిలుచుంది.

"అమ్మా! ఎవరేమైనా అనుకోనీ! నేను నా బిడ్డను వదలను. వాడు నన్ను మోసం చేస్తే నేనెందుకు సిగ్గుతో తల వంచుకోవాలి? దానికి నా బిడ్డెందుకు బలవ్వాలి? చెప్పమ్మా!" అంది.

ఆమె మాటలు వింటున్న నాకు నాలో పెద్ద పెట్టున వేడి ఉత్పాదకం వచ్చినట్లయింది. 'మోసగాడు'- నా కొమ్మలు కోపం తో పటపటలాడాయి. ఆ శబ్దానికి బాబు నిద్రలోంచి ఉలిక్కిపడ్డట్టుగా లేచి ఏడవసాగాడు. ఆమె బాబుని సముదాయిస్తూ లేచి నిలబడింది. అమ్మతో కలిసి మెల్లగా నడుచు కుంటూ వెళుతున్న ఆమె నడకలోని స్థిరత్వం నాకు ఆనందాన్ని కలిగించింది. తేలికపడ్డ నా హృదయంలో నుండి గాఢ నిట్టూర్పు వెలువడింది.

**3**

జీవితచక్రం గిర్రున తిరుగుతోంది. ఎన్నో వసంతాలు వచ్చాయి. పోయాయి. నా మనసు మాత్రం ఆమె స్థిరత్వాన్ని చూసినప్పటి నుండీ సంతృప్తికరమైన వెలుగుతో నిండుగా వుంది.

ఆరోజు ఉషోదయం వేళ నుంచే సూర్యుడు చిరు వేడితో మమ్మల్ని ఆహ్లాదపరుస్తున్నాడు. ఆ వెచ్చదనంలో ప్రాణులన్నీ విశ్రాంతి తీసుకుంటున్నాయి. గుట్టంతా ప్రశాంత నిశ్శబ్దంలో ఓలలాడుతోంది.

మనుషులు రావడం మానేశాక పొదలతో ఇరుకుగా మారిన ఆ గుట్టదారిలో చాన్నాళ్ళకి మనుషుల అడుగుల చప్పుడు. ఆనందంతో మెడ నిక్కపొడుచుకుని చూశాను. ఆమే! చెవుల దగ్గర జుట్టు కాస్త తెల్లబడింది. ఆమె ప్రక్కన హుందాగా నడుస్తూ ఆమె పోలికలతో ఉన్న యువకుడు. ఆమె కొడుకే- సందేహం లేదు. సంతోషంతో గుండె వుయ్యాలలూగింది. ఆమెనీ, బాబునీ అందుకోవాలని నా కొమ్మలు విశాలమయ్యాయి. ఊగుతూ ఆహ్వానం పలుకుతున్నాయి. 'మరిన్ని మల్లెలను క్రింద రాల్చడానికి వీళ్ళు వస్తున్నట్లు నాకు కాస్త ముందే తెలిసినట్లయితే ఎంత బావుండేది?' అనుకుంటూ నేను వాళ్ళవైపే రెప్ప వాల్చకుండా చూస్తున్నాను.

ఇద్దరూ నా దగ్గర ఆగారు. మల్లెలపై మృదువుగా అడుగులేస్తూ నా ఎడమవైపుకి వచ్చిన ఆమె, "బాబూ! ఈ సమాజానికి భయపడి నిన్ను ఇదిగో ఇక్కడే వదిలేశానురా. ఆనాడు నేను అమ్మమ్మని ఎదిరించి నిన్ను తీసుకొని వెళ్ళడానికి వెనక్కి రాకపోయినట్లైతే నిన్ను కోల్పోయి ఉండేదాన్ని. నిన్నే కాదు నా జీవితాన్నీ కోల్పోయి ఉండేదాన్ని," అంది ఆమె రుద్ధమైన కంఠంతో. జ్ఞాపకాల కన్నీళ్ళు ఆమె బుగ్గలపై దొర్లాయి.

బాబు ఆమెకి దగ్గరగా వెళ్ళి ఆమె భుజం మీదుగా చేయి వేసి పొదువుకొని నా దగ్గరకి నడిపించుకొచ్చాడు.

ఆమె కొడుకుని సంతోషంగా చూసుకుంది. నన్ను ఆప్యాయంగా కౌగలించుకుని తల ఎత్తి నా కొమ్మల వైపు చూసింది- "నిన్ను ఆ గంటసేపూ తల్లిలాగా కాపాడింది ఈ చెట్టు," అంటూ.

ఆహా! ఇన్నాళ్ళకి, ఇన్నేళ్ళకి నా కోరిక తీరింది. నా అంత ఎత్తుకి ఎదిగిన ఆమె కళ్ళలోని ఆత్మవిశ్వాసాన్ని చూస్తూ నేను నా మల్లెలతో ఆమెని అభిషేకించాను.


## యువ రచయితలు కావాలి

హైస్కూలు, కాలేజి విద్యార్థులైన తెలుగు యువత నించి కథలు, కవితలు, వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం. తెలుగులో కానీ, ఇంగ్లీషులో కానీ రాయవచ్చు. వివరాలకు-

*editor@tana.org*

*LOOKING FOR YOUNG WRITERS*

*TANA Patrika is looking for fresh writing from young Telugu people. If you are aged between 15 and 25 years, we want to read your submissions "Any topic Any genre/format " Essay, Musings, Story, Poem. Share your thoughts with us. Send your submissions to editor@tana.org*

❖

తానా చేపడుతున్న వివిధ సమాజ సేవా కార్యక్రమాలలో మీరూ భాగస్వాములు కండి. తానా జీవితసభ్యులుగా చేరండి. వివరాలకు

*http://www.tana.org/membership/how-to-become-a-member-*




# భక్తుడు - ఆత్మ పరిశీలన

*డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ*

శ్రీ కాళహస్తీశ్వర శతకంలో మహాకవి ధూర్జటి తన జీవితసారాన్నంతా మన ముందు ప్రత్యక్షమయేలా చేశాడు. జీవితానికి నిర్వచనం చెప్పాడు. భక్తి జీవితంలో పరాకాష్ఠకు చేరినపుడు మానవుడు (ముఖ్యంగా కవియైనవాడు) ఎలా అన్నిటినీ వదిలి ఈ ఇహలోకానికి దూరమైపోతాడో పరమేశ్వరుడికి దగ్గర గావడానికి ప్రయత్నం చేస్తాడో చాలా కుతూహలం కలిగించే శైలిలో కొన్ని కొన్ని పద్యాలలో వివరించాడు.

*నీనాసం దొడబాటు మాట వినుమా, నీ చేత జీతంబు నే*
*గానింబట్టక సంతతంబు మది వేడ్కం గొల్తునంతస్సప*
*త్నానీకంబున కప్పగింపకుము, నన్నాపాటియే జాలు, తే*
*జీ నొల్లం కరినొల్ల, నొల్లసిరులన్ శ్రీ కాళహస్తీశ్వరా!*


ఈ పద్యంలో జీవితంలో విసిగి వేసారినవాడు, చివరకు భగవంతుడితో వినయపూర్వకమైన ఒక మొర పెట్టుకుంటున్న వైనం కనబడుతున్నది. 'అంతస్సపత్నానీకము' శబ్దం ప్రయోగించడం ధూర్జటి యొక్క కవితా వైశిష్ట్యం. అలాగే 'ఏగాని' శబ్దం గూడా అంతే! కీ॥శే॥ తిరుపతి వేంకటకవులు కూడా ఈ 'ఏగాని', 'ఆయుష్కర్మ' మొదలైన పదాలను వేరేవేరే సందర్భాలలో ప్రయోగించినవాళ్లే! ఇంతకూ కవి ఆంతర్యం ఏమిటంటే?-


అయ్యా, స్వామీ, 'మనకిద్దరకూ ఒక ఒడంబడిక, విను. నీ నుండి నేనేమీ ఆశించను. నీ సొమ్ము ఒక దమ్మిడీ కూడా నాకు వద్దు,' అన్నాడు. పైగా 'జీతము' అనే ప్రయోగం కూడా ఇక్కడ ధూర్జటి వాడాడు. సామాన్యంగా లోకంలో ప్రతిదానికి ప్రతిఫలం ఆశిస్తాం! కానీ, తానలా ఆశించడం లేదు. మరి ఏం ఆశిస్తున్నాడు? దీనికి పరమ సుందరంగా చివరి రెండు పాదాలలో సమాధానం యిస్తున్నాడు ధూర్జటి మహాకవి. అంతస్సపత్నానీకం అంటే మనిషిలో ఉన్న శత్రు సమూహం. ఆ శత్రువులార్గురు. కామ క్రోధ లోభ మోహ మద మత్సరులు. వీనికి లోనైన మానవుడు ఇహ పరములకు దూరం గావడం తప్పదు. ఈ సత్యాన్ని గ్రహించిన కవి ధూర్జటి పరమశివుడితో మొర బెట్టుకుంటున్నాడు- నన్ను అరిషడ్వర్గానికి గురి చేయకుండా ఉంటే, అదే పదివేలు. గజ, అశ్వసంపదలు అక్కర్లేదంటున్నాడు. పూర్వకాలం లో గో సంపద, గజ సంపద, అశ్వ సంపద ఉన్నవాడే నిజమైన శ్రీమంతుడు అనే విషయం గూడా తెలుస్తున్నది. ఈ పద్యం కొన్ని ప్రతులలో 'నీనాసం దొడబాటు'కు బదులు 'నీనాయందొడబాటు' అనే పాఠం గూడా కనిపిస్తున్నది. పరోక్షంగా ధూర్జటి చెబుతున్నదేమిటంటే, ఎవడైనా చివరికి విసిగి వేసారి పరమేశ్వరుణ్ణి ఆశ్రయింపక తప్పదు. ఎందుకంటే తాను రాజుల్ని సేవించి, రథ గజ అశ్వ సంపదల నను భవించి (అంటే దానగ్రహీతగా) సమస్త సుఖాలూ పొందినవాడే! ఒక్క అభవుడే భవతారకస్థితిని ప్రసాదించగల సమర్థుడని ధూర్జటి విశ్వాసం. వెంటనే మరోమాట కూడా చాలా అనుభవంతో, పరివర్తన చెందిన హృదయంతో వివరిస్తున్నాడు.



*భవకేళీ మదిరామదంబున మహా పాపాత్ముడై వీడు న*
*న్ను వివేకింపడటంచు నేను నరకార్ణో రాశిపాలైన ప*
*ట్టవు, బాలుండొకచోట నాట తమితోడన్ నూతగూలంగ, తం*
*డ్రి విచారింపక యుండునా? కటకటా శ్రీకాళహస్తీశ్వరా!*

చాలా గొప్ప పద్యం. ఈ పద్యంలో భక్తుడైనవాడు బిడ్డడు. భగవంతు డేమో తండ్రి. కొడుకు జేసిన తప్పుల్ని తండ్రి అనేవాడు క్షమిస్తాడేగాని కసితో శిక్ష వేయండి అని ఆజ్ఞాపించడు. ఆజ్ఞాపించ లేడు. భారతంలో అనేక ఘట్టాలలో ధృతరాష్ట్రుణ్ణి మనం చూస్తూనే ఉన్నాం! ఇక్కడ గూడా అలాగే- 'ఓ విశ్వపతివైనవాడా! నేను గతంలో తప్పులు చేసిన మాట వాస్తవం. తండ్రిగా నన్ను క్షమించమంటు న్నాడు'- తనయుని నిర్లక్ష్యాన్ని ఉపేక్షించి ఉద్ధరించవలసిన ధర్మం, తండ్రిదని సామాన్య న్యాయంగా చెబుతున్నాడు- కవి గతంలో చవిచూసిన అంగనాసంగమం; రాజపూజనం మొదలైన రకరకాల సౌఖ్యాలు, సాంఘిక గౌరవాలూ, తండ్రిని కూడా మరపింపజేసే అంత గుడ్డితనాన్ని కలిగించినాయన్న మాట. తత్ఫలితంగానే నర





కోర్ణారాశి పాలైనానని గ్రహించాడు. నిజంగా నిజాన్ని నిలకడ మీదనైనా గ్రహించాడు ధూర్జటి. కొంతమంది ప్రాణావసాన సమయంలో గూడా సత్యాలను గ్రహించలేదు. అయితే, ఇదంతా బాలుడు ఆటాడుతూ పోయి అజ్ఞానం వల్ల నూతిలో పడటంతో సమానం అంటూ సరి పుచ్చుకుంటున్నాడు. నిజానికి వాత్సల్యం రూపుగొన్న తండ్రి, బాలుని అజ్ఞానవర్తనాన్ని పట్టించుకోకుండా ఆత్రుతతో వెళ్లి నూతిలో పడ్డవాణ్ణి పైకి లాగలేకుండా ఉండడు గదా! ఇదంతా పైకి తన గోలేనేమో అన్నట్లు అనిపిస్తుంది. కాని, సృష్టిలోని సర్వజంగమస్థావరాల పక్షాన ఆయన చేసిన అవ్యాజ విన్నపం అని చెప్పక తప్పదు. అంతేగాక ఎంతో ఆర్ద్రంగా ధూర్జటి మహాకవి తర్వాత పద్యంలో మరీ స్వతంత్రుడై పరమేశ్వరుడికి మరీ చేరువై ఎలా అంటున్నాడో చూడండి-

*స్వామిద్రోహము జేసి వేఱొకని గొల్వంబోతినో, కాక నే*
*నీ మాటన్ విననొల్లకుండితినొ నిన్నే దిక్కుగా జూడనో*
*యేమీ యిట్టి వృధా పరాధినగు నన్నీ దుఃఖవారాశివీ*
*చీ మధ్యంబున ముంచి యుంపదగునా శ్రీకాళహస్తీశ్వరా!*

నీతిశాస్త్రంలో కొన్ని కొన్ని ఆసక్తికరమైన విషయాలు కనబడ తాయి. శిక్షలు గూడా విచిత్రంగా ఉంటాయి.

*తస్కరస్య వధోదణ్డో దాసదణ్డస్తు ముణ్డనమ్*
*భార్యా దణ్డం పృథక్శయ్యా, మిత్ర దణ్డ సుభాషణమ్!*

దొంగతనం చేసినవానికి శిరచ్ఛేదనం శిక్ష. సేవా విషయంలో ప్రమత్తుడైన దాసునికి తల గొరిగించుట తగిన శిక్ష. మిత్రుడు మితిమీరితే మాటాడుకుండుటే మహాదండన. ఈ ధూర్జటికి కాళ హస్తీశ్వరుడు పై శిక్షలేమీ గాకుండా- 'దుఃఖ వారా శవీచీ మధ్యంబున' ముంచి ఉంచినాడట. చేయని నేరానికి భరింపరాని శిక్ష పొందు తున్నాడట. తాను శివుని దప్ప అన్య దైవాలను కొలువలేదట. ఎన్నడూ ఆ స్వామి ఆజ్ఞను ధిక్కరించలేదు. అటువంటి తనను, నరపరాధిని దుఃఖ వీచికలతో నిండిన భవసంద్రంలో ముంచి ఉంచడం ఏమాత్రం న్యాయంగాదని పరోక్షంగా స్వామి పైనే అభియోగం మోపుతున్నాడు. నిజానికి ఒక ప్రాణిని నీటిలో ముంచి ఉంచినప్పుడు (జలచర విషయంగాదు) అది పొందే ఊపిరాడని దుర్భర వేదన అందరికీ తెలిసిందే! అనుభవైకవేద్యమే!

నిజానికి ధూర్జటి లౌకిక సుఖాభిలాషతో మత్తులైన రాజుల్ని ఆశ్రయించి సేవించినప్పుడు శివుణ్ణి విస్మరించినవాడే! అందుకు శిక్షా ర్హుడే! కానీ చేసిన పాపం చెప్పుకుంటే పోతుంది. అందుచేత ధూర్జటి శిక్షార్హుడుగాడు. భగవంతుడికి దగ్గరై మాటాడేవాడి మాటలు ఇలా ఉంటాయి.



ఈశ్వర శబ్దం నుండి ఐశ్వర్యమనే మాట పుట్టింది. 'ఈశ్వరస్య భావ ఐశ్వర్య' అని అమరకోశం. ఐశ్వర్యం అనేది ఈశ్వర శబ్దతధిత రూపం. ఈ కారణాల చేత ఈశ్వరుడు సర్వసంపదల నీయగలడని

రూఢి అవుతున్నది. ఎవ్వరి దారిద్ర్యమైనా తొలగించగల సమర్థుడు. కాబట్టి తనను సర్వవిధాలా కాపాడగలిగిన వాడు ఆ పరమేశ్వరుడే అంటున్నాడు ధూర్జటి- శివుడి విల్లు మేరువు. మేరువంటే బంగారు కొండ. ఈ పర్వత ప్రసక్తి మన పురాణేతిహాసాలలో తరచుగా వస్తుంది. ఇది దేవతల కాశ్రయస్థానం. దీని చరియలు రత్న మయాలు. దీనిపైనే దివిషన్నగములైన కల్పవృక్షాదులు ఉంటాయి. ఇవి కోరికలు దీరుస్తాయని ప్రసిద్ధం. ఇంతటి మహత్తు గలిగిన ఈ పర్వతం శివుడి విల్లు. త్రిపురాసుర సంహారోద్యమంలో మేరువు విల్లుగా, ఆదిశేషుడా వింటినారిగా, శ్రీ మహావిష్ణువు అమ్ముగా శివుడికి ఉపకరించిన పూర్వగాథ తెలిసిందే. ఇదిగో ఇటువంటి పరమేశ్వరుడే తనకు దిక్కు అంటున్నాడు ధూర్జటి-

*దివిజక్ష్మారుహ ధేనురత్నఘన బూతి ప్రస్ఫురద్రత్న సా*
*నువు నీ విల్లు, నిధీశ్వరుండు సఖుడర్ణోరాశి కన్యావిభుం*
*డు విశేషార్చకు డింక నీకెన ఘనుండుంగల్గునే నీవు చూ*
*చి విచారింపవు లేమి నెవ్వడు డుపున్ శ్రీకాళహస్తీశ్వరా!*


శివునికి కుబేరుడు చెలికాడు. కుబేరుడు నిధులకు అధిపతి. కాబట్టి ఆయనను నిధీశ్వరుడంటాం. నిధులు తొమ్మిది. నవనిధులు అంటాం-

*మహా పద్మశ్చ పద్మశ్చ శంఖోమకరకచ్ఛపౌ*
*ముకుంద మందనీలాశ్చ ఖర్వశ్చ నిధయో నవ!*


మహా పద్మము, పద్మము, శంఖము, మకరము, కచ్ఛపము, ముకుందము, కుందము, నీలము, ఖర్వము- శివుణ్ణి పూజించే వాళ్లల్లో విష్ణువు ప్రత్యేకంగా పేర్కొనబడినవాడు. అందుకే విశేషార్చ కుడన్నమాట వాడాడు ధూర్జటి. 'శ్రీరామార్చిత పాదపద్మముగళా' అనే ప్రయోగం కూడా ముందు ముందు పద్యాలలో వస్తుంది. అదీ గాక 'రుద్రాణాం శంకరశ్చాస్మి' అని గీతాచార్యుని వాక్యం గదా! విష్ణువు శివైక్యం చెందినవాడు గావడం వల్లనే విశేషార్చకుడైనాడు. ఈశ్వరునంతటివానికి నవనిధులాధీనంలో ఉన్నా కుబేరుడు సఖుడు- 'ధనపతి సఖుడై యుండియు, నెనయంగా శివుడు భిక్ష మెత్తగ వలసెన్, తనవారికెంత గలిగిన తన భాగ్యమె తనకుగాక తథ్యము సుమతీ'- మనకు తెలిసిన పద్యమే! ఏది ఏమైనా- ఓ శివా! దివిజ, క్ష్మారుహ, ధేను, రత్న, ఘన, భూతి, ప్రస్ఫురత్, రత్న, సానువు, నీవిల్లు- నీ సఖుడు నిధీశ్వరుండు. ఇన్ని విశేష గుణాలున్న నీవే నాకు దిక్కు. రక్షించే భారం నీదే అంటున్నాడు.

ఏది ఏమైనా కాళహస్తీశ్వర మహాత్మ్య రచన నాటికి ధూర్జటి హృదయంలో అంకురప్రాయంగా ఉన్న కైవల్యప్రాప్త్యా కాంక్ష ఈ శతక రచనాకాలానికి వేళ్లుదన్ని మహావృక్షంగా మారినట్లు కనబడు తున్నాయి.





# TANA MATRIMONIALS



[TMS F257] Kamma parents invite alliance for their slim, fair, attractive, athletic and Telugu speaking daughter, 25 yrs, 5'4", US born, raised and educated. Completed undergrad at one of the nation's best business schools and currently working for a reputed company in PA in Finance & IT. Planning to do MBA. Seeking suitable grooms from professionals working in US or Canada. Caste no bar. Contact phone# 949-237-2743 or email creative4creative@gmail.com [0W081514]

[TMS F258] Parents invite alliance for their daughter, 23 yrs, 5'6", Telugu speaking, US born, raised and educated. Working towards her Master's in education. Currently in the DC area, originally from NJ. Seeking Kamma grooms raised in US between 25-28 years age, Telugu speaking/understanding teachdcnj@gmail.com [0W090114]

[TMS F259] Telugu Kamma parents invite alliance for their daughter, 5'3", 27 yrs., fair and good looking, born, raised and educated in US. Completed Masters at one of the top universities and currently working in NYC in Finance. Seeking alliance from a US born, raised and educated between 27 & 30 yrs. Caste no bar. Please send e-mail to pellilb@yahoo.com[0W091514]

[TMS F260] Telugu Brahmin parents invite alliance for their attractive daughter 30 yrs, 5'3", vegetarian, born & raised in USA.



Graduated from Ivy League MBA (Finance & Economics) and is working as an Associate Portfolio Manager. Trained in classical dances/music & piano (Western). Speaks fluent Telugu, understand Tamil and Hindi. Seeking any South Indian Brahmin groom (prefer veg) American post-graduate professionals with good family values manners. Contact Mrs. Usha (Parent) 516-448-2869 gub2013@yahoo.com [2W100114]

[TMS F261] Brahmin parents invite alliance for daughter, 49, 5'4", Telugu speaking, never married, living in Houston with


parents, B.Com, Veena, Very much into music. Worked as Application developer in India and is on F1 visa. Worked as Application developer in India, F1 Visa, studying Computer Science. Caste no bar
mbhavaraju@yahoo.com[2W101514]

[TMS F262] Seeking alliance for a Kamma girl, born & brought up in USA, 39yrs, 5'4", Masters in Public Health, working as a high ranked executive and never married. Preferably from Telugu families. Caste no bar.
Please contact: nm1752@gmail.com
[2W101513]

[TMS F263] Respectful Telugu Kamma family inviting alliance for their slim, good looking, modest, humble, 5'1", and 31yr old daughter studied MS engineering in USA and working as a software engineer in Midwest region. Married briefly, but divorced as ex-husband was untenable for Married life. Please contact: vrnr@yahoo.com or 586-344-3452 [2W101513]

Seeking Kamma grooms raised in US between 25-28 years age, Telugu speaking/understanding
teachdcnj@gmail.com [1W090114]

[TMS F259] Telugu Kamma parents invite alliance for their daughter, 5'3", 27 yrs., fair and good looking, born, raised and educated in US. Completed Masters at one of the top universities and currently working in NYC in Finance. Seeking alliance from a US born, raised and educated between 27 & 30 yrs. Caste no bar. Please send
e-mail to pellilb@yahoo.com[1W091514]



[TMS M607] Brother is seeking alliance for his brother, 30yr old, graduated from IIT and pursued Masters from one of the top universities in US. He currently works as a vice president in Investment Banking at a prestigious financial company in New York. Looking for a smart, educated girl. Please send bio-data and pictures to
hreddy9@outlook.com [0W090114]

[TMS M608] Telugu US Physician invite alliance for his 33yr old nephew, naturalized U.S. Citizen, well settled, IIT Madras and Columbia University, NY graduate working at an investment bank in New York, seeking professional, well-educated girl preferably in New York area. Cast is no bar.
Contact jmailinani@gmail.com
[1W090114]





# To Advertise in the MATRIMONIALS SECTION on the TANA Website

**Rates:**

$100 for placement of a 500 character (including spaces) advertisement for 6 months on the web site; $50 renewal for the same period. There would be an additional charge of $1 for each additional word. We reserve the right to refuse the ad or make changes to suit the web site style. Please provide your name, mailing address and/or phone # for our communication. This information will be kept confidential. TANA will assign a TMS # to each advertisement. Confidentiality guaranteed.

**To place the Advertisement:**

Mail your advertisement along with a check (payable to **TANA**) to the following address:
**TANA Patrika Matrimonials; P.O.Box # 627, Hines, IL 60141**
Or (faster method)
Pay online through the link : www.tana.org/donate . Choose Patrika Matrimonial from the drop down menu. Please give the matrimonial ad you want us to post in Comments section or email to: Pellipandiri@tana.org

If you have any questions, please contact the Chairman of the TANA Matrimonials Committee:
**Jagadish Kanuru**, **Phone# 630-212-7792; Email: pellipandiri@tana.org**
*Please note that TANA Patrika will not be sent to all advertisers automatically. It will be mailed to our members only. Please become a life member at www.tana.org/signup to receive TANA Patrika regularly.*

## TANA PATRIKA ADVERTISEMENT TARIFFS

| | Single Insert | 6 Months | 1 Year | 2 Years |
|---|---|---|---|---|
| Back Cover | N/A | N/A | N/A | N/A |
| Inside Front cover | N/A | N/A | N/A | N/A |
| Inside Back cover | 750 | 2000 | 2500 | 3500 |
| Single Page - Color | 500 | 1500 | 1800 | 2500 |
| 1/2 Page color | 300 | 900 | 1300 | 1600 |

*Reach more than 12,000 Telugu families!*
*Advertise in TANA Patrika!*

# THE BEST OF BHIMAS' FLAVORS NOW IN EVERY HOME.




**Bring home the traditional flavour of Bhimas**

Bhimas' has never failed to tickle the palate of its patrons with its distinct sambar, rasam, idli chilli and dhal powders. Legend has it that a trip to the temple town of Tirupati isn't complete until a meal at Bhimas Hotel is done with. Let these legendary flavours be a part of your home menu. Bhimas and none other.

THIRUPATHI BHIMAS

**Thirupathi Bhimas Spice & Foods Pvt Ltd, India.**

For Trade Inquiries Please Contact: **Sourish International Foods LLC.**

Contact Person: GEETHANJALI DEVI

Ph: # 201 820 4198 | e-mail: githa_d@yahoo.com

MOVERS.Com
For All Your Moving Needs